
దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి: 3 | సంచిక : 209 | మంగళవారం 04. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## డయాలసిస్ రోగులను వికలాంగుల జాబితాలో చేర్చాలి: ఎంపీ ఈటల



**తొలి సమయం హైదరాబాద్**

డయాలసిస్ పేషెంట్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌పీడబ్ల్యూడీ చట్టం పరిధిలోకి తీసుకువచ్చి వికలాంగుల జాబితాలో చేర్చాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లోక్‌సభలో కోరారు. నెలకు 12-13 సార్లు డయాలసిస్ చేయించుకునే రోగులు రవాణా తదితర ఖర్చులకు సుమారు రూ. 15 వేల వరకు వెచ్చిస్తున్నారని, ఈ అంశాన్ని 377 రూల్ కింద పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో చెరువులు మురికి కూపాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఈటల, డ్రైనేజీ, రసాయన వ్యర్థాలను చెరువుల్లోకి చేరకుండా మళ్లించి, వర్షపు నీటితో నింపి తాగునీటి వనరులుగా అభివృద్ధి చే యాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్ రుణాల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాదని అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదని ఈటల మండిపడ్డారు. ప్రభుత్వానికి విచక్షణాధికారాలు ఉన్నా, ప్రజల ఇళ్లను కూల్చే అధికారం లేదన్నారు. హైడ్రా చర్యలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, కోర్టు ధిక్కరణలు జరిగినప్పటికీ ప్రభుత్వం తీరు మారడం లేదని విమర్శించారు.




## రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు

**నిమ్స్ వైద్య బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు**

**తొలి సమయం హైదరాబాద్**

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు.



# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

**ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు**

**నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ**

**యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్**

**మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**తొలి సమయం హైదరాబాద్**

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సిఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదర గొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కెటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉంటే.. 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంటన్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారుఉ. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినేషన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంటర్వ్యూకైనా వెళ్లారా..?' అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

**డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష**

**అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు**



**తొలి సమయం హైదరాబాద్**

అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీజీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. మిగతా 2లో

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య పెంపు

**విపక్ష సభ్యుల ఆందోళన మధ్య చర్చ లేకుండానే ఆమోదం**

**తొలి సమయం హైదరాబాద్**



సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు ఉద్దేశించిన బిల్లుకు లోక్‌సభ సోమవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను ప్రధాన న్యాయమూర్తితో కలిపి 34 నుంచి 38కి పెంచుతూ జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అయితే, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారం, రామమందిర విరాళాల నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విపక్ష సభ్యులు నినాదాలు చేస్తుండటంతో ఎలాంటి చర్చ లేకుండానే బిల్లు ఆమోదం పొందింది. ఆర్డినెన్స్ జారీని వ్యతిరేకిస్తూ విపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది.

మిగతా 2లో

## సింగరేణికి డీప్‌సైడ్ కోల్ బ్యాక్ దక్కదడం సంతోషకరం - కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**తొలి సమయం హైదరాబాద్**



డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ఖఐక్షఅ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ఖఐక్షఅ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు.



## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

**జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**తొలి సమయం హైదరాబాద్**

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

## నా విద్యార్హతలు... రుణాలు తెరిచిన కాగితం

**బోస్టన్ వర్సిటీలో చదవడంపై వారికెందుకంత కచ్చ**

**బిజెపి నేతలు కూడా వారి విద్యార్హతలు తెలిపితే మంచిది**

**ఆర్‌టిఐ ద్వారా సమాచార ప్రశ్నకు అభిజిత్ దీప్కే ఘాటు స్పందన**



**తొలి సమయం హైదరాబాద్**

బీజేపీ కార్యకర్త ఒకరు సమాచార హక్కు చట్టం ఆర్టీఐ ద్వారా తన విద్యార్హతల వివరాలను కోరడంపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. బీజేపీ నేతలు కూడా కూడా తమ విద్యకు సంబంధించిన డిగ్రీలను బహిరంగపరచాలని సవాల్ చేశారు. 'నా స్కాలర్‌షిప్ లేఖ, విద్యారుణ లేఖను వెల్లడించడానికి నేను సిద్ధంగా ఉన్నా. చక్రవర్తి తన డిగ్రీని చూపిస్తారా అని అభిజిత్ ప్రధాని మోదీ విద్యార్హతను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు.



## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల పక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాల పరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు

## బీహార్‌లో బిజెపికి అతిపెద్ద షాక్

**బంకీపూర్ అసెంబ్లీలో ప్రశాంత్ కిశోర్ భారీ విజయం**

**30 ఏళ్ల కంచుకోటను బద్దలు కొట్టిన ప్రశాంత్**



బిహార్‌లో సరికొత్త రాజకీయం ఆవిష్కృతం అయ్యింది. అలాగే బిజెపికి అతిపెద్ద షాక్ తగిలింది. బంకీపూర్ శాసనసభ ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ సంచలన విజయం సాధించారు. గత 30 ఏళ్లుగా బిజెపికి కంచు కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో పీకే గెలుపు జెండా ఎగరేశారు. ప్రశాంత్ కిశోర్ తన సమీప బీజేపీ అభ్యర్థి నీరజ్ సిన్హాపై 18,953 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఉదయం కౌంటింగ్ మొదలైనప్పటి నుంచీ బీజేపీ నేత నీరజ్ కుమార్ కంటే ముందంజలో ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక్కో రౌండ్ ముగిసేసరికి తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకున్నారు.



## సమన్వయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు

**సమర్థంగా 1అమలుకు కలసి పనిచేయాల్సిందే**

**అధికారులతో సమీక్షలో సిఎస్ స్పష్టీకరణ**

**తొలి సమయం హైదరాబాద్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే పలు అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు మరింత పటిష్టంగా అమలయ్యేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయము అవసరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, మహేష్ దత్ ఎక్క, సవ్య సాచి ఘోష్, వాణి ప్రసాద్, దాన కిషోర్, నవీన్ మిట్టల్,ముఖ్య కార్యదర్శులు సందీప్ సుల్తానియా, అహ్మద్ నదీమ్, క్రిస్టినా చొంగ్తూ, రఘునందన్ రావ్, కార్యదర్శులు గౌరవ్ ఉప్పల్, హరిచందన, బాల మాయాదేవి, సురేంద్ర మోహన్, ఇలంబర్తి తదితరులు హాజరయ్యారు.

# కర్నాటక కాంగ్రెస్‌లో విస్తరణ చిచ్చు

**20 మంది కొత్త మంత్రుల ప్రమాణం**

**చోటు దక్కని పలువురు ఎమ్మెల్యేల ఆగ్రహం**

**అసమ్మతి నేతల ఆందోళనలు..ధర్నాలు**

**ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ రాజీనామా**



కర్ణాటక ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. ఆగ్రహావేశాలు, ఆనందోత్సాహాలను చవిచూడాల్సి వచ్చింది. కొందరిలో విపరీతమైన ఆనందోత్సాహానికి, మరికొందరిలో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ఏకంగా 20 మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారంతో ఒకవైపు పండుగ వాతావరణం సంతరించుకోగా, మరోవైపు తీవ్ర అసమ్మతి, ధర్నాలు, ఆందోళనలకు దారితీసింది. మిగతా 2లో

# నిర్ణీత గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం, హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ (ూఅశీఝ్రీఱవం), మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఫోటో మిస్ మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరి చేయాలని బీఎల్వోలకు ఆదేశించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశాల ఫోటోగ్రాఫ్, సంతకాలు, ఇతర వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. పెండింగ్ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు, ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం కచ్చితంగా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ. కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గుడుంబా కేంద్రాలపై మెరుపు దాడులు

- **పలువురుపై కేసులు నమోదు..ఏడుగురు బైండోవర్**
- **వివరాలు వెల్లడించిన సీఐ ఎన్ బిక్షపతి**



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 3:**
గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కేసముద్రం మండలం గిర్ని తండ, ఎన్టీఆర్ నగర్,కట్టుకాలువ తండ, బ్రహ్మంగారి గుడి తండ, కొత్తూరు మరియు ఇనుగుర్తి మండలం లాలు తండ లలోని నాటు సారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించడం జరిగింది.ఈ దాడులలో తొమ్మిది కేసు నమోదు చేసి, తొమ్మిది మందిని అదుపులోకి తీసుకోవటం జరిగింది, 30 లీటర్ల నాటు సారాను, 20 కిలోల బెల్లం, 5 కిలోల పటిక ను స్వాధీనం చేసుకోవటం జరిగింది అలాగే 1100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయటం జరిగింది. బానోత్ సరస్వతి,ఆంగోత్ విజయ భానోత్ బద్రి, భానోత్ బద్రి, నూనె ముత్తమ్మ, జాటోత్ బంగారి, బానోతుగాయి, వాంకుడోత్ సోనీ, మరియు భానోత్ సునీత లపై కేసు నమోదు చేసి ఏడుగురిని కేసముద్రం తాసిల్దారు గారి ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని ఎక్సైజ్ గూడూర్ సీఐ బిక్షపతి తెలిపారు.ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్లు నాగయ్య, చంద్రశేఖర్,డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ మహబూబాద్ ఇన్స్పెక్టర్ నీరజ,ఎస్సై కిరీటి,గూడూరు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్ బిక్షపతి ఎస్సై ఎస్ రాజేశ్వరి,ట్రైని ఎస్సై ఎస్ సంతోష్ అలాగే కాజీపేట స్టేషన్ ఎస్ఐ తిరుపతి మరియు సిబ్బంది పాల్గొన్నారూ. ఈ సందర్భంగా సిఐ బిక్షపతి మాట్లాడుతూ నాటు సారా కేంద్రాలపై నాటు సారా ముడి సరుకు రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర మరియు ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా గూడూరు ఎక్సైజ్ సీఐఎన్. బిక్షపతి తెలిపారు.

## మిట్టపల్లి అంగన్వాడి కేంద్రంలో ఆహార మెనూ పరిశీలించిన సర్పంచ్ నాగార్జున.



**తొలి సమయం, ఇల్లందు; ఆగస్టు, 03:**
ఇల్లందు మండలం మిట్టపల్లి గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నాగార్జున సోమవారం సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార మెనూను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నారా అనే అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులతో మాట్లాడిన సర్పంచ్, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, పరిమాణం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి చిన్నారి ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకునేలా అంగన్వాడి సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమని పేర్కొంటూ, వారి ఎదుగుదలలో పౌష్టికాహారం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.అలాగే అంగన్వాడి కేంద్రంలో ఆహార పంపిణీ, పరిశుభ్రత, హాజరు నమోదు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలను ఎల్లప్పుడూ పాటిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్ పాల్గొని అంగన్వాడి కేంద్రం నిర్వహణకు సంబంధించిన వివరాలను సర్పంచ్‌కు వివరించారు.

# కే"సముద్రం"లో జనసంద్రంగా గీతన్నల చైత్ర యాత్ర

- **కేజీకేఎస్ రాష్ట్ర బృందానికి గజమాలతో ఘన స్వాగతం పలికిన గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్**
- **గీతన్నలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి**
- **రాష్ట్ర అధ్యక్షులు రమణ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు**
- **కేజీకేఎస్ రమణ ప్రతిపాదించిన డిమాండ్లను వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా**
- **సమ్మయ్య గౌడ్**






**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 3:**
గీత కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన "అమరుల యాదిలో.. గీతన్నల చైతన్య యాత్ర" కేసముద్రంలో జనసంద్రంగా కొనసాగింది. కేజీకేఎస్ మండల అధ్యక్షులు బబ్బూరి ఉప్పలయ్య, కేజీ కేఎస్ కార్యదర్శి మేడం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ అధ్యక్షన ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మహబూబాబాద్ జిల్లాలో ఆదివారం ప్రారంభమైన ఈ యాత్రలో భాగంగా సోమవారం కేసముద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేసముద్రం మండలంలోని దాదాపు అన్ని గ్రామాల నుంచి గౌడన్నలు, గీత కార్మికులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఈ చైతన్య యాత్ర ఘనంగా సాగింది.కే"సముద్రం" పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గోపా డివిజన్ అధ్యక్షులు, చిలువేరు సమ్మయ్య గౌడ్ కేజీకేఎస్ రాష్ట్ర బృందానికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ ఫ్లైఓవర్ మీదుగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సెంటర్‌కు చేరుకుని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి యాత్రను కొనసాగించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వారి సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, గీత కార్మికుల సమస్యలను గ్రామస్థాయి నుంచి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ చైతన్య యాత్ర చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లను ఉంచారు.గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతామని గతంలో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియా బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.గీత కార్మికులకు తాటి, ఈత చెట్లు ఎక్కడానికి అవసరమైన రక్షణ కిట్లు, భద్రతా పరికరాలను పూర్తిస్థాయిలో అందించాలని,జనగామ జిల్లాకు సర్దార్ పాపన్న పేరును పఅమోదించాలనిలి డిమాండ్ చేశారు. అలాగే ప్రమాదాలకు గురయ్యే గీత కార్మికులకు మెరుగైన భద్రతా సౌకర్యాలు కల్పించడంతో పాటు, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని, గౌడ సమాజ చారిత్రక వారసత్వానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్‌బండ్ మీద వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

### గీతన్నలకు అండగా ఉంటా
### గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్

ఈ సందర్భంగా గోపా డివిజన్ అధ్యక్షులు, చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ కేజీ కేఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన గీతన్నల చైతన్య రాష్ట్ర బస్సు యాత్రకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.గీత కార్మికుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కేజీకేఎస్ అధ్యక్షులు ఎన్ వి రమణ, బెల్లంకొండా వెంకటేశ్వర్లు ప్రతిపాదించిన న్యాయపరమైన డిమాండ్లను మా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్,మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ల సహకారంతో మా కేసముద్రం గడ్డ ముద్దుబిడ్డ రాజ్యసభ సభ్యులు గౌరవ వేం నరేందర్ రెడ్డి గారి దృష్టికి, మీ కేజీకేఎస్ అధ్యక్ష కార్యదర్శులతో రాష్ట్ర కార్యవర్గంతో వారిని కలిసి మీరు చేసినటువంటి డిమాండ్ లను వారి దృష్టికి తీసుకువెళ్లి వారి ద్వారా సీఎం రేవంత్ రెడ్డి గారితో మీ,మన సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని సమ్మయ్య గౌడ్ అన్నారు.కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న గీత కార్మికుల కుటుంబాలు, గౌడ సమాజం విద్య, ఉద్యోగాలు, వ్యాపారం, రాజకీయాలు,ఆర్థిక రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు.ముఖ్యంగా రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు అందేలా పిల్లలకు మెరుగైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గౌడ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు, గీతన్నల హక్కులు,సంక్షేమం కోసం ప్రభుత్వం దృష్టికి అన్ని అంశాలను తీసుకెళ్లి,పరిష్కారం జరిగే వరకు వారికి అండగా ఉంటాను" అని చిలువేరు సమ్మయ్య గౌడ్ అన్నారు గీత కార్మికులు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని,ఐక్యతతోనే గీత కార్మికుల హక్కులను-సాధించుకోవచ్చని అన్నారు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి గౌడన్నకు, గీత కార్మికులకు, యువతకు, గ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సంఘాల నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గౌని వెంకన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,బన్నీ వెంకట మల్లయ్య , వి. వెంకట నరసయ్య, గౌని సాంబయ్య, చౌగాని సీతారాములు, ఎస్. రమేష్ గౌడ్, ఎస్. వెంకట్ గౌడ్, యమగాని వెంకన్న, గోడం వెంకటేశ్వర్లు, పానుగంటి వీరస్వామి, బుర్ర సుధాకర్, తాళ్లపల్లి నర్సయ్య, బాలబోయిన రాంబాబు, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల మండల సొసైటీ కార్యవర్గ నాయకులు, గౌడ యువజన నాయకుడు, గీత కార్మికులు, గౌడ సంఘాల ప్రతినిధులు, బహుజన కుల సంఘ నాయకులు, మాజీ కార్యవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.లి**





**తొలి సమయం మహబూబాబాద్ ఆగస్టు 3**
ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.సోమవారం, హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లాల ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్ (ూఅశీఝ్రీఱవం), మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ/ఏఎస్డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఫోటో మిస్ మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరి చేయాలని బీఎల్వోలకు ఆదేశించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.బీఎల్వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. సమావేశాల ఫోటోగ్రాఫ్, సంతకాలు, ఇతర వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు.ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను ఖచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. పెండింగ్ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ జిల్లాలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు, ఎన్నికల సంఘం సూచించిన ప్రకారం కచ్చితంగా వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ. కె. అనిల్ కుమార్, తొర్రూరు ఆర్డీవో గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పవన్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఇల్లందులో మద్యం వ్యాపారంపై మళ్లీ ఆరోపణలు

- **వైన్ షాపుల్లో కొరత.**
- **బెల్ట్ షాపుల్లో మాత్రం అందుబాటు.**
- **అధికారుల మౌనం అనుమానాలకు తావిస్తున్నదని స్థానికుల విమర్శ.**

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 03:**
ఇల్లందు పట్టణంలో మద్యం సిండికేట్ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో ఒక వర్గం ఆధీనంలో కొనసాగిన మద్యం వ్యాపారం ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడి కనుసన్నల్లో నడుస్తోందనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ జరగలేదు. పట్టణంలోని కొన్ని వైన్ షాపుల్లో ప్రముఖ మద్యం బ్రాండ్లు అందుబాటులో లేవని వినియోగ దారులకు చెబుతుండగా, అదే బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో సులభంగా లభిస్తున్నాయనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అధికారిక విక్రయ కేంద్రాల్లో స్టాక్ కొరత ఉన్నప్పుడు అనధికార విక్రయ కేంద్రాలకు మద్యం ఎలా చేరుతోందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికుల కథనం ప్రకారం, పట్టణం నుంచి పరిసర గ్రామాలకు ప్రత్యేక వాహనాల ద్వారా మద్యం సరఫరా జరుగుతోందని, ఎమ్మార్పీ కంటే ఒక్కో బాటిల్‌పై రూ.30 నుంచి రూ.50 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో కొందరు మధ్యవర్తులు కీలక పాత్ర పోషిస్తున్నారనే ప్రచారం కూడా సాగుతోంది.

ప్రభుత్వం మద్యం విక్రయాలపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ, బెల్ట్ షాపుల వ్యవస్థ మాత్రం యథేచ్ఛగా కొనసాగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో బెల్ట్ షాపుల వద్ద రద్దీ పెరుగుతోందని, యువత మద్యం అలవాటుకు గురవుతోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని ప్రభావంతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరగడంతో పాటు గృహ కలహాలు కూడా అధికమవుతున్నాయని వారు చెబుతున్నారు.

సిండికేట్ ఆధిపత్యం కారణంగా చిన్న వ్యాపారులు నష్టపోతు న్నారని, సరఫరా వ్యవస్థ కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైతే ప్రభుత్వానికి కూడా ఆదాయ నష్టం వాటిల్లే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిల్వలు, అనధికార సరఫరా, అధిక ధరల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే షెడ్యూల్డ్ ప్రాంతాల్లో అమల్లో ఉన్న 1/70 చట్టం మరియు పీసా (పి.ఇ.ఎస్. ఎ) చట్టం నిబంధనలను సమర్థవంతంగా అమలు చేసి, గిరిజన ప్రాంతాల్లో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ దోపిడీ జరుగుతోందనే ఆరోపణలపై కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



మద్యం సిండికేట్ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తులు లేదా అధికారులు ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఆరోపణల నిజానిజాలు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

**కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్.**



**తొలి సమయం, ఇల్లందు; ఆగస్టు, 03:**
పసిబిడ్డల సంపూర్ణ ఆరోగ్యం, శారీరక-మానసిక ఎదుగుదలకు తల్లిపాలే అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని, తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అని 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్ అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం ఇల్లందు పట్టణంలోని వినోబాభావే కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుట్టిన గంటలోపే శిశువుకు తల్లి ముర్రుపాలు తాగించాలని సూచించారు. ముర్రుపాలను "లిక్విడ్ గోల్డ్"గా పిలుస్తారని, అందులో ఉండే రోగనిరోధక శక్తి శిశువుకు జీవితాంతం రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు. తల్లిపాలు శిశువును ఇన్ఫెక్షన్లు, విరేచనాలు వంటి వ్యాధుల నుంచి కాపాడతాయని పేర్కొన్నారు.పుట్టిన తొలి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న బాలామృతం, పోషకాహార చిక్కీల ప్రాముఖ్యతను వివరించారు. వీటిలో ఇనుము, ప్రోటీన్లు, క్యాల్షియం, విటమిన్-ఏ, విటమిన్-బి1 వంటి పోషకాలు సమృద్ధిగా ఉండటంతో పిల్లల్లో రక్తహీనత, బలహీనత నివారించడమే కాకుండా బరువు, ఎత్తు సక్రమంగా పెరగడానికి దోహదపడతాయని తెలిపారు.గర్భిణులు, బాలింతల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ప్రతి నెలా గర్భిణులు, బాలింతలకు 16 గుడ్లను ఉచితంగా అందజేస్తున్నామని, ప్రతి బుధ, శుక్రవారాల్లో ఆకుకూరలతో కూడిన వేడి భోజనం అందిస్తున్నామని తెలిపారు. దీనివల్ల తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు.మూడు నుంచి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. అక్కడ ఉచిత ప్రాథమిక విద్యతో పాటు పోషకాహారం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్‌ను అంగన్వాడి సిబ్బంది పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు మిట్ట గడుపుల యాకమ్మ, ఆలేటి సంధ్య, హెల్పర్ దేవులపల్లి సోమలక్ష్మి, ఆశా వర్కర్ సీహెచ్. రేణుకతో పాటు స్థానిక మహిళలు, తల్లులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలి

**సి.పి. ఐ. నాయకులు.**



**తొలి సమయం ఇల్లందు;ఆగస్టు, 03:**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా పోరాడాలని, ఆగస్టు 6 నుంచి 12 వరకు నిర్వహించే ప్రజా చైతన్య యాత్రను, అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే "చలో ఢిల్లీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా చైతన్య యాత్ర ప్రచారంలో భాగంగా సోమవారం ఇల్లందు మండలంలోని హనుమంతలపాడు, కరెంట్ ఆఫీస్ ప్రాంతం, రాజీవ్‌నగర్--ఏ తండా, రేపల్లెవాడ గ్రామాల్లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఇల్లందు మండల కార్యదర్శి బొబ్బిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజల నడ్డి విరుగుతోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతాంగానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలని, పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను వెంటనే పంపిణీ చేయాలని, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, గృహాలు అందించే వరకు సీపీఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా చైతన్య యాత్ర ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరకొండ శంకర్, తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ కృష్ణ, నాయకులు రామ్మూర్తి, పుల్లయ్య, రేపల్లె గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా చైతన్య యాత్రతో పాటు సెప్టెంబర్ 1న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.

## రేగళ్ల--కరకవాగు రహదారి పనుల్లో నాణ్యత పాటించాలి: కలెక్టర్‌కు సర్పంచ్ వినతి




**తొలిసమయం, కొత్తగూడెం, ఆగస్టు 03 :**
రేగళ్ల--కరకవాగు రహదారి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని రేగళ్లపాడు (పెద్దతండా) గ్రామ సర్పంచ్ లావుడ్య పూర్ణ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రహదారి షోల్డర్ల నిర్మాణంలో నాణ్యతలేని చెరువు మట్టిని వినియోగిస్తున్నారని పేర్కొంటూ, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని విజ్ఞప్తి చేశారు.

## డయాలసిస్ రోగులను వికలాంగుల జాబితాలో చేర్చాలి: ఎంపీ ఈటల

డయాలసిస్ పేషెంట్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్‌పీడబ్ల్యూడీ (ఫ్రాబెణ) చట్టం పరిధిలోకి తీసుకువచ్చి వికలాంగుల జాబితాలో చేర్చాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లోక్‌సభలో కోరారు. నెలకు 12-13 సార్లు డయాలసిస్ చేయించుకునే రోగులు రవాణా తదితర ఖర్చులకు సుమారు రూ.15 వేల వరకు వెచ్చిస్తున్నారని, ఈ అంశాన్ని 377 రూల్ కింద పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో చెరువులు మురికి కూపాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన ఈటల, డ్రైనేజీ, రసాయన వ్యర్థాలను చెరువుల్లోకి చేరకుండా మళ్లించి, వర్షపు నీటితో నింపి తాగునీటి వనరులుగా అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతుబంధు, ఉద్యోగ నోటిఫికేషన్లు, మహిళలకు ఇచ్చిన హామీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్ రుణాల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

ఝుస్త్రం

# విద్యార్థుల ఆరోగ్యమే ముఖ్యం మేఘారెడ్డి కఠిన ఆదేశాలు

- పాడైన కూరగాయల సరఫరాపై ఆగ్రహం.
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశం
- కంప్యూటర్ విద్యను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలి.
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోషకాహారం అందించడంలో రాజీ లేదన్న ఎమ్మెల్యే






**తొలి సమయం శ్రీరంగాపూర్ ఆగస్టు 3**
వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ )ను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై సమగ్రంగా పరిశీలించారు.ముందుగా విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి చదువు, వసతి, భోజనం, ఇతర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.
అనంతరం వంటగదిని పరిశీలించి అక్కడ వినియోగిస్తున్న వంట సామగ్రి, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలను స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాడైపోయిన కూరగాయలను సరఫరా చేసిన విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడే నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, నాసిరకం, పాడైన కూరగాయలను సరఫరా చేసిన కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే సంబంధిత బిల్లుల చెల్లింపును తక్షణమే నిలిపివేసి పూర్తి విచారణ నిర్వహించాలని సూచించారు.
అనంతరం విద్యార్థుల ఆధునిక విద్య కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంప్యూటర్లు నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన ఎమ్మెల్యే, వాటిని వెంటనే మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.డిజిటల్ విద్య ప్రతి విద్యార్థికి అందేలా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు వృథా కాకుండా చూడాలని స్పష్టం చేశారు.ఉపాధ్యాయుల హాజరు రికార్డును పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో చదువుకునేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీల్లో నాణ్యమైన విద్య, డిజిటల్ సౌకర్యాలు, మెరుగైన వసతి, పోషకాహారం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో పొందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మద్దిలేటి, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీతా సంక్షేమానికి 67 కోట్లు వెంటనే మంజూరు చేయాలి..!

**గీతన్నల చైతన్య యాత్ర రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ**




**తొలి సమయం మహబూబాబాద్ /మరిపెడ ఆగస్టు 3**
గీతా కార్మిక సంక్షేమానికి కేటాయించిన 67 కోట్ల బడ్జెట్ ను వెంటనే విడుదల చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వితన్నల చైతన్య యాత్ర లో భాగంగా సోమవారం మరిపెడ మండల కేంద్రానికి చేరుకున్న యాత్రకు ప్రజాసంఘాలు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద జరిగిన సభలో రమణ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాధిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని రమణ అన్నారు. వృత్తిలో ప్రమాదాలు జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ ఇవ్వలేదని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కొత్తగా ఎవరి దరఖాస్తులు స్వీకరించడం లేదని అన్నారు. మేము కొత్తగా కోరికలు ఏమి కోరడం లేదని మీరిచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ఏరియాలోని సొసైటీలను పునరుద్ధరించి వారికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. యాత్రలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వృత్తిలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 30 వేల మంది ఉండగా కేవలం 30 వేల మందికే ఇచ్చారని అన్నారు. వృత్తి చేసే వారందరికీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తాటి ఈత చెట్ల పెంపకానికి ప్రతి సొసైటీకి ఐదు ఎకరాలు చొప్పున భూమి ఇవ్వాలని, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలను ప్రోత్సహించాలని అన్నారు. నందనములోని నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో నీరాకు కేటాయించిన 25 కోట్లు, సంక్షేమాని కి కేటాయించిన 67 కోట్లు వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కై ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకే ఈ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. కల్లుగీత కార్మిక సంఘంజిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌనీ వెంకన్న, యమగాని వెంకన్న బిక్కి వెంకటేశ్వర్లు. జిల్లా నాయకులు గౌని సాంబయ్య, బుర్ర సుధాకర్, తాళ్ల పెల్లి నరసయ్య, మండల అధ్యక్షులు వీరగాని శ్రీనివాస్, మండల కార్యదర్శి మొగుళ్ళ యాకన్న, జిల్లా నాయకులు గాదగాని నాగన్న, జగదీష్, సోషల్ మీడియా ఇన్చార్జి బోడపట్ల రాజశేఖర్, సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాల నాయకులు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, సిఐటియు మండల కన్వీనర్ దుండి వీరన్న, వ్యవసా కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న, రైతు సంఘం నాయకులు అనంతచారి, వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మికులు తదితరులు ఉన్నారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం!

**మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం. ఎల్లమ్మ,**



**తొలి సమయం మరిపెడ, ఆగస్టు 03**
తల్లిపాలే పుట్టిన బిడ్డకు శ్రేయస్కారమని, అవి అమృతంతో సమానమని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎం. ఎల్లమ్మ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం 1 అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో భాగంగా ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న , కొత్త గర్భిణీల ఆహ్వానం, స్వీకరించి, బాలింతలు, గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వడంతో బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటారన్నారు. పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. పిల్లలకు సిజనల్ వ్యాధులు దరిచేరే అవకాశాలు ఉండవన్నారు. పుట్టిన బిడ్డకు మొదట గంటలోపు ఇచ్చే పసుపు రంగు ముర్రుపాలు ప్రాణాంతక వ్యాధుల భారీనపడకుండా! రక్షణ కవచంగా కాపాడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సెక్టార్ సూపర్వైజర్ వి. రాజ్యలక్ష్మి డాక్టర్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రవి

**తొలి సమయం/ మరిపెడ, ఆగస్టు 3:**
మరిపెడ మండల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ రవి నాయక్ సోమవారం పంపిణీ చేశారు. మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని కన్య తండాకు చెందిన ప్రమాదంలో గాయపడిన చిన్నారి బానోతు భవితకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.1.20 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గుగులోత్ రవి నాయక్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఈ పథకం ద్వారా ప్రభుత్వం అందించే సహాయం చేరేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలమంచిలి తండా సర్పంచ్ బానోత్ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ లూనావత్ వీరామల్లుపరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 3:**
మరిపెడ మండలం ఊల్లేపల్లి గ్రామ పరిధిలోని లూనావ తండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లూనావత్ వీరామల్లు బ్రెయిన్ స్ట్రోక్ కారణంగా గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి.ఎస్. రెడ్యానాయక్ సోమవారం లూనావ తండలోని ఆయన స్వగృహానికి వెళ్లి వీరామల్లును పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. అలాగే వీరామల్లు కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బాబూరావు బిచ్చు నాయక్, బానోత్ రెడ్డి, బానోతు వాచ్య, నునావత్ రెడ్డి, నునావత్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...